ప్రజాశక్తి
ఆదివారం 20 నవంబర్ 2022
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

కార్పొరేట్‌కు ధీటుగా సంక్షేమ పాఠశాలలు

మంత్రి మేరుగ నాగార్జున

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి నాగార్జున

ప్రజాశక్తి - ఆరిలోవ : కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సాంఘిక సంక్షేమ స్కూళ్లు, వసతి గృహాలను తీర్చిదిద్దుతున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శ్రీకృష్ణాపురంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. పరిసరాలను, తరగతి గదులను, గ్రంథాలయాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి తిని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాబోధన ఎలా ఉంది ? మీరు ఎక్కడ నుంచి వచ్చారు ? వసతి గృహంలో సదుపాయాలు ఎలా ఉన్నాయి ? రోజూ ఇలానే భోజనం పెడుతున్నారా ? మెనూ ప్రకారం భోజన ఇస్తున్నారా ? తదితర విషయాలను విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్ద పీట వేసినట్టు తెలిపారు. వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించే విధంగా ప్రణాళికలను రూపొందించినట్టు చెప్పారు. పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వచ్చేందుకు ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేస్తున్నామన్నారు. పార్ట్‌టైమ్ ఉద్యోగులకు జీతాలు పెంచే ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. అంతకుముందు 13వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి కెల్ల సత్యనారాయణ, వార్డు వైసిపి ఎస్‌సి సెల్ నాయకులు మంత్రిని సత్కరించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా సమన్వయకర్త రూపావతి, డిప్యూటీ డైరెక్టర్ రమణమూర్తి, రాష్ట్ర రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వద్ది మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష

నాడు - నేడు పనులతో సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలకు మహర్దశ వస్తోందని, నాణ్యమైన మెనూ, ఇంగ్లీష్ మీడియం విద్యతో ఏపిని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి నాగార్జున అన్నారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా అందుతున్న అన్ని పథకాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ చేయూత ద్వారా ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరాలని అన్నారు. కార్యక్రమంలో రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వద్ది మధుసూదనరావు, ఎస్‌సి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సునీల్ రాజ్ కుమార్, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ విజిలెన్సు, మోనిటరింగ్ కమిటీ మెంబర్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో కన్వేయర్ బెల్ట్ దగ్ధం

- రూ.50 లక్షలు ఆస్తి నష్టం

ప్రజాశక్తి - ఉక్కునగరం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని ఆర్ఎంహెచ్‌పి విభాగంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో కన్వేయర్ బెల్ట్ కాలిపోవడంతో సుమారు రూ.50 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. కన్వేయర్ బెల్ట్ రన్నింగ్‌లో ఉండగా మంచుకు గడ్డకట్టుకుపోయిన బొగ్గు రాపిడికి గురికావడంతో మంటలు ఏర్పడ్డాయి. అవి పెద్దవి కావడంతో ఉద్యోగులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకొని వెంటనే మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఇది రన్నింగ్ కన్వేయర్ బెల్ట్ కావడంతో అక్కడ ఎవరూ లేదు. దీంతో ప్రాణనష్టం తప్పింది. సబ్ లైన్ కావడం వల్ల ఉత్పత్తికి ఎలాంటి ఆటంకమూ కలగలేదని అధికారులు తెలిపారు. కేవలం ఆస్తి నష్టం మాత్రమే వాటిల్లిందన్నారు.

కన్వేయర్ బెల్టు నుంచి ఎగసి పడుతున్న మంటలు

ఉత్సాహంగా గిరిజన క్రీడా పోటీలు

క్రీడా జ్యోతి అందుకుంటున్న రవిబాబు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గిరిజన గౌరవ దినోత్సవంలో భాగంగా రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడా పోటీలు గీతం యూనివర్సిటీలో శనివారం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు, విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి క్రీడా రంగానికి, గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నా రన్నారు. గిరిజన విద్యార్థులు క్రీడల్లో మరింతగా రాణించాలని, అందుకు అనుగుణంగా శిక్షణ తీసుకోవాలని కోరారు. గిరిజనులు ఎంతో దృఢంగా, బలంగా ఉంటారని క్రీడల్లో రాణించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించడం ద్వారానూ ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి దోహదపడతాయని, తనకు క్రీడలంటే ఇష్టమని అన్నారు. క్రీడా రంగంలో ఎటువంటి అవసరం ఏర్పడ్డా తనను కలవాలన్నారు. గీతం యూనివర్సిటీ క్రీడా విభాగం డైరెక్టర్ మురళీ కార్తీక్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ ద్వారా క్రీడల్లో రాణించేవారికి స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నా మన్నారు. కార్యక్రమంలో గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిన్నబాబు, రాష్ట్రంలోని 8 ఐటిడిఎల పరిధిలోని క్రీడాకారులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు అధికార మానసిక వ్యాధి

స్పీకర్ తమ్మినేని

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అధికారమనే మానసిక వ్యాధితో టిడిపి అధినేత చంద్రబాబు బాధ పడుతున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసారి మహిళలే చంద్రబాబును తిరస్కరించి ఇంటికి పంపడం ఖాయమని, ప్రస్తుతం ఆయన రాజకీయ అపశయ్యపై ఉన్నారని అన్నారు. మూడు రోజులుగా కర్నూలు జిల్లా పర్యటనలో బాబు ఆడిన మాటలు వింటుంటే రాబోయే ఎన్నికల్లో గెలుపుపై ఆయన నమ్మకం కోల్పోయినట్లు అనిపిస్తోందన్నారు.

ఎన్నికల సమయంలోనే ఆయనకు టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ గుర్తుకొస్తారని అన్నారు. జగన్ మరోసారి ముఖ్యమంత్రి అవడం తథ్యమని, రాజధానుల విషయంలో ఆయనకు దూరదృష్టి ఉందని అన్నారు.

ఉక్కు సంకల్పం పుస్తకావిష్కరణ

646వ రోజుకు చేరిన దీక్షలు

▶ వార్త మెయిన్‌లో

ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టండి

◆ జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు ◆ 'ప్రజాశక్తి' కథనాలకు స్పందన

నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్ రాజాబాబు

ప్రజాశక్తి - మధురవాడ : ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు అన్నారు. శనివారం ఆయన జోన్-2 పరిధిలోని ఆరిలోవ, పోతినమల్లయ్యపాలెం, కొమ్మాది, మారికవలస తదితర ప్రాంతాలలో నిర్మిస్తున్న కొన్ని భవనాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లానుకు విరుద్ధంగా నిర్మిస్తున్న వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్లానులు మంజూరు చేసేటప్పుడు స్థలానికి వెళ్లి ఆయా ప్రాంతాలను పరిశీలించిన తరువాత.. అన్నీ సక్రమంగా వుంటేనే అనుమతులు ఇవ్వాలన్నారు. ఆరిలోవలో కాంచీ హాస్పిటల్, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ హాస్పిటల్, పోతినమల్లయ్యపాలెంలో సాయిప్రియ గార్డెన్స్‌లో వైశాఖి డెవలప్‌మెంట్ బిల్డర్స్ ప్లాన్‌ల ప్రకారం నిర్మిస్తున్నదీ, లేనిదీ పరిశీలించారు. కొమ్మాదిలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ లే-అవుట్ తుది అనుమతి కోసం వచ్చినందున ఆ ప్రాంతాన్ని సందర్శించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మారికవలసలో వైఎస్ఆర్ కాలనీలో అపార్ట్‌మెంట్ నిర్మించేందుకు పెట్టుకున్న దరఖాస్తు ఆధారంగా

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టండి

ఆ ప్రాంతాన్ని సందర్శించి స్థలాన్ని పరిశీలించారు. అలాగే దాని పక్కనే ఉన్న పవన మిత్ర అపార్టుమెంట్‌నూ సందర్శించారు. ఆక్యుపన్సీ సర్టిఫికెట్ కోసం ఆమోదానికి వచ్చిన ప్లాన్లను చాలా జాగ్రత్తగా పరిశీలించి భవనాలు నిర్మాణం జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పట్టణ ప్రణాళికాధికారి సురేష్, డిసిపి పద్మజ, ఎసిపి శాస్త్రి తదితరులు ఉన్నారు. గురు, శుక్రవారాల్లో అక్రమ నిర్మాణాలపై ప్రజాశక్తి వరుస కథనాలను ప్రచురించిన విషయం తెలిసిందే.

గిరిజన ఉద్యమకారులపై అక్రమ కేసులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : గిరిజనుల హక్కుల కోసం పోరాడే వారిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ఇది దుర్మార్గమని జై భీమ్ భారత్ పార్టీ అధినేత, న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో గిరిజన గర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాటికీ గిరిజన ప్రాంతంలో పాఠశాలలో కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కన్వీనర్ బూసి వెంకటరావు, దళిత హక్కుల సమాఖ్య అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటరమణ, కారెం మమత, కారెం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇగ్నో వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇందిరాగాంధీ జాతీయ విశ్వవిద్యాలయం (ఇగ్నో) 37వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం ఇగ్నో ప్రధాన కార్యాలయంతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న ఇగ్నో ప్రాంతీయ కార్యాలయాలన్నింటిలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా విశాఖపట్నం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. 37 ఏళ్లుగా దేశంలో దూరవిద్యకు మార్గదర్శనం చేస్తూ, ఉన్నత విద్యను సామాన్యులకు చేరువ చేయడంలో, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా లక్షలాది మంది విద్యార్థులకు తక్కువ ఫీజులతో ఉన్నత విద్యను అందించడంలో ఇగ్నో పాత్ర గణనీయమైందన్నారు. కార్యక్రమంలో ఇగ్నో విశ్రాంత ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులను మోసగిస్తారా ?

ప్రజాశక్తి - కలెక్టరేట్ : టిడ్కో గృహాల కోసం డిడిలు చెల్లించినప్పటికీ, రాజకీయ కారణాలతో వారికి గృహాలు కేటాయించకుండా వైసిపి ప్రభుత్వం మోసగించిందని, ఈ నేపథ్యంలో వారు కట్టిన డిడిలు సొమ్మును తిరిగి చెల్లించాలని జనసేన ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంతలక్ష్మి డిమాండ్ చేశారు. జనసేన దక్షిణ నియోజకవర్గం ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం జివిఎంసి కమిషనర్ రాజబాబుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ దక్షిణ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ పందిరి శివప్రసాద్ రెడ్డి, దూలం గోపి పాల్గొన్నారు.

26 నుంచి ప్రజా చైతన్య యాత్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 26 నుంచి తెలుగు శక్తి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ తెలిపారు. ఈ యాత్రకు సంబంధించిన పోస్టర్, వీడియోలను శనివారం అమరావతిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. అందుకు సంబంధించిన వివరాలను రామ్ మీడియాకు తెలిపారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లోనూ తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఈ నెల 26న ఇచ్ఛాపురం నుంచి ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనుమతి కోరుతూ డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చానన్నారు.

అధికార రివ్యూలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాజకీయ పార్టీలు సమీక్షల్లో పడ్డాయి. ఆయా నియోజకవర్గాల్లో తమ పార్టీ పరిస్థితులపై ఒక అంచనాకు వచ్చేందుకు అవసరమైన విషయాలపై ఆరా తీయడం ఆరంభించాయి. రాష్ట్ర రాజకీయ పరిణామాలకు వేదికగా విశాఖ మారిన నేపథ్యంలో ఈ ప్రాంతానికి ప్రాధాన్యం పెరిగిందనే చెప్పొచ్చు. దీంట్లో అధికార వైసిపి ముందంజలో ఉందనే చెప్పాలి. ఎన్నికలకు ఇంకా 16 నెలల సమయం ఉన్న నేపథ్యంలో అధికార పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గాల వారీగా సమీక్షలు మొదలుపెట్టారు. వీటిని విశాఖ జిల్లాతో ఆరంభించడం విశేషం. ఉత్తర నియోజకవర్గంలో ముఖ్యమైన తమ పార్టీ కేడర్‌తో ఇటీవలే జగన్ సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో పలు కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న ఆ పార్టీ నేత కెకె రాజు అభ్యర్థిత్వం పట్ల జగన్ అనుకూలతను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ సెగ్మెంట్లను కైవసం చేసుకునే దిశగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆ పార్టీ మంత్రులు, నాయకులు పలు పిలుపులు ఇవ్వడం తెలిసిందే. నియోజకవర్గంలో బలమైన అభ్యర్థిని ఎంపిక చేసే కసరత్తు చేపట్టారన్నది స్పష్టమవుతోంది. 'ఎన్నికలు ఇంకా చాలా దూరం ఉన్నాయని అనుకోవద్దు.. ప్రజలకు చేసిన మేలు గురించి చెప్పేందుకు గడప గడపకూ ఇప్పటికే వెళ్లాం. మనం కూడా కలిసి చాలా రోజులైంది. ఈ సమీక్షలు అత్యంత అవసరం' అంటూ వైఎస్ జగన్ ఈ సందర్భంగా సందించడం చూస్తే అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే విధమైన రీతిలో అభ్యర్థులు ఖరారు చేస్తారా ? అన్నది ప్రత్యేకించి చూడాల్సిందే. గడచిన మూడేళ్లలో మేనిఫెస్టోలో 98 శాతం పైగా హామీలను అమలు చేశామన్న విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళుతుండడం గమనార్హం. విశాఖ జిల్లాలో తూర్పు, దక్షిణం, పశ్చిమ నియోజకవర్గాల్లో వైసిపికి అంత అనుకూలంగా ఉంటుందా ? జిల్లా వ్యాప్తంగా వైసిపి పరిస్థితి ఏమిటి ? అన్నది ప్రత్యేక బృందాలతో ఇప్పటికే అధికార వైసిపి సర్వేలను ముమ్మరం చేసింది. అభ్యర్థులు ఎవరైతే గెలుస్తారు ? ఎవరికిస్తే గ్యారెంటీగా వైసిపి ఓడిపోతుంది? అన్న

విశ్లేషణలతో వైసిపి ఈ సర్వేలో ప్రధానంగా ప్రశ్నలు సంధిస్తూ ముందుకు సాగుతోంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో రాజకీయాలతో నిమిత్తం లేకుండా పనిచేస్తామంటూ విశాఖ బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెప్పడం మిగతా పార్టీల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

ప్రధాన రాజకీయ పార్టీల కదలికలు

ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీకి చాలా నియోజకవర్గాల్లో అభ్యర్థులు సిద్ధంగా ఉన్నప్పటికీ 2024 ఎన్నికల్లో రూ.కోట్ల ఖర్చు చేయాల్సి ఉంటుందన్న సంకేతాలను ఇప్పటికే చంద్రబాబు ఆ పార్టీ శ్రేణులకు ఆదేశాలు జారీచేసినట్లు భోగట్టా. ఆచితూచీ అభ్యర్థులను ఎంపిక చేయకపోతే మళ్లీ పార్టీ నష్టపోయే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు చేసిన నేపథ్యంలో ఈ పార్టీ కూడా అభ్యర్థుల వేటకు సిద్ధమైంది. నియోజకవర్గాల వారీ సమీక్షలకు సన్నాహాలు చేస్తోంది. మరో ప్రధానపక్షమైన జనసేన పార్టీ కూడా ఇటీవల విశాఖలో ప్రధాని పర్యటన సందర్భంగా మోడీతో ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్వహించిన భేటీ రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే నవంబర్ 12న ఈ సమావేశం తర్వాత పవన్ దూకుడు తగ్గిందన్నది స్పష్టమవుతోంది. జనసేన కార్పొరేటర్లు మాత్రం అవినీతి, అక్రమాలపై విశాఖలో గళమెత్తడం కనిపిస్తోంది. నగరంలో ఏ మేరకైనా వచ్చే ఎన్నికల్లో తమకు ఈ పోరాటాలు దోహదపడతాయన్నది జనసేన భావిస్తోంది.

వామపక్షాల్లో సిపిఎం, సిపిఐ ప్రధాన ప్రజా సమస్యలపై పోరాడుతున్నాయి,. ముఖ్యంగా సిపిఎం, పజా సంఘాలు, ట్రేడ్ యూనియన్లు ఏడాదిన్నరకు పైగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరంతరాయంగా పోరాడుతూనే ఉన్నాయి. విశాఖ జిల్లా, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజానీకం ఎదుర్కొనే ప్రధాన సమస్యలను అజెండాగా చేసుకుని సిపిఎం పోరాడుతోంది.

బిజెపి విశాఖ ఎంపీ సీటు కోసం తహతహలాడుతోంది. ఆ పార్టీ నాయకడు జివిఎల్ నరసింహారావు విశాఖ నుంచి ఎంపీగా పోటీచేస్తారన్న ఊహాగానాలు వెల్లడవుతున్న తరుణంలో ప్రెస్‌మీట్‌లతో ఆ పార్టీ జోరు పెంచింది. మొత్తం మీద అన్ని పార్టీలూ విశాఖను తమ రాజకీయ కార్యకలాపాలకు వేదికగా చేసుకోవడం వెనుక ఈ ప్రాంతాన్ని వైసిపి 'పరిపాలనా రాజధానిగా ప్రతిపాదించడం కూడా ఒక కారణమన్నది ప్రధాన రాజకీయ పార్టీల నుంచి వినిపిస్తోంది.

పెన్షనర్ల బకాయిలపై 22న నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఆర్థిక బకాయిలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నట్టు యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, తాడాన అప్పారావు, కోశాధికారి టిఆర్.అంబేద్కర్ వెల్లడించారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన పిఎఫ్, ఎపిజిఎల్ఐ, డిఎ ఎరియర్లు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, రిటైర్డ్ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను పిఆర్‌సి చర్చల సందర్భంగా మార్చి 2022 నాటికి చెల్లిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ, ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలన్నారు.

విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విద్య, వైద్య రంగాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని పిడిఎస్‌యు జిల్లా మహాసభలో ప్రసంగించిన వక్తలు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శనివారం మహాసభలు జరిగాయి. పిఒడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, వై.కొండయ్య, లీడర్ సంపాదకులు వివి.రమణమూర్తి మాట్లాడారు.

18న వైజాగ్ మారథాన్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైజాగ్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 18న నిర్వహించనున్న మొదటి ఎడిషన్ సంధ్యా మెరైన్స్ వైజాగ్ మారథాన్ కార్యక్రమానికి సంబంధించిన టీషర్ట్, మెడల్ ఆవిష్కరణ కార్యక్రమం నగరంలోని నోవొటెల్ హోటల్‌లో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ హాజరయ్యారు. వైజాగ్ రన్నర్స్ సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణా రాయ్, కార్యదర్శి శ్రీనివాస్, సంధ్యా మెరైన్స్ ఎమ్‌డి ఆనంద్, రాధిక, జానకిరామ్ పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT :: VISAKHAPATNAM
EP.No. 54 / 2018 in O.S. 714 / 2009

BETWEEN:
M/s.Kapil Chit Funds (Pvt) Ltd
...Plaintiff /D.H.R
AND
Sri. Chekkirala Rambai & Others
...Defendant/J.D.R.

TDR-2: Ajay Narayana Dubey, S/o. A.N.Dubey, Hindu, Aged 36 yrs, R/o. D.No.21-29, Old Air Port Road, Viman Nagar, Visakhapatnam. W/as.C.I.S.F Constable, GPF.No.994500575, PIC. No. P02069266C, O/o.The Deputy Commandant, Central Industrial Security Force, Vizag Air Port, Visakhapatnam.
TDR-3: Danthuluri Bhaskara Raju,S/o. Appala Raju, Hindu, Aged 50 years, Residing at D.No.2-93, Boyapalem, Anandapuram Mandal, Visakhapatnam District.W/as.Driver-2, Staff ID: 457598, A.P.S.R.T.C, 0555 / Maddilapalem Depot, Visakhapatnam.
.....Defendant/J.D.R'S.

NOTICE

Please take notice that the above named Plaintiff /D.H.R has instituted the above Plaintiff / D.H.R against for you recovery of Decree amount with subsequent interest and costs, and the Honourable court ordered notice to you through this publication. Hence you are here by noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above **EP.No. 54 / 2018 in O.S. 714 / 2009** on **01-12-2022** at 10.30 A.M in default of your appearance on that day the EP will be heard and determined in your absence.
Adjournment Date : **01-12-2022**

P.SATYANARAYANA,
N.P.Raju,
ADVOCATE's,
VISAKHAPATNAM.

IN THE HON'BLE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE : KOVVUR
O.S.No. 11/2021

Between:
Plaintiffs:
Medapati Aruna Bhavani (Died) and Others
మరియు
Defendant No.6:
Gudimetla Kanaka Subba Lakshmi, W/o. Madhukumar Reddy, D.No.7-1-33, Kirlampudi Layout, China Waltair, Visakhapatnam.

వాది తరపున వేయించిన ప్రకటన

ఇందుమూలముగా 6వ ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలో కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసు పంపిననూ, మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు నోటీసు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసినారు. కావున మీరు **ది.08-12-2022వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లాయరు ద్వారా గాని హాజరు అయ్యి అభ్యంతరములు తెలిపుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షములో దావా విచారణ చేసి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

M.VASUDEVAREDDY
G.VEERREDDY
Advocates
Kovvur,
17-11-22.
Cell: 94406 07793

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, AT: NARSIPATNAM
CREDITOR I.P.No. 4/2022

Between:
Sathi China Veera Venkata Satyanarayana Reddy
...Petitioner (Creditor)
And:
Gavireddy Varalamma & 14 others ...Respondents

PUBLIC NOTICE

The public is hereby informed that the above mentioned petitioner filed the above I.P.No.4/2022 on the file of the Hon'ble Senior Civil Judge, Narsipatnam on 22-10-2022 for adjucating the 1st to 3rd respondents as insolvents and adjudicate the sale deeds registered between the respondents as void documents and the matter stands posted to **07-12-2022** for hearing. So public is hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **07-12-2022** either in person or through an Advocate at 10.30 A.M.

(By the Order of the Hon'ble Senior Civil Judge Court at Narsipatnam)

P. SUBBA REDDY
Advocate,
Visakhapatnam.
Cell : 73862 39666

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
S.O.P. 35/2022

Between :
1)Konchada Gouri Venkata Ramana Rao
2)Konchada Gouri Chandra Kala
3)Konchada Gayatri
R/at Pilakavanipalem, Srihari Puram, Visakhapatnam . . . Petitioners

And:
The General Manager (HR)-AC, HSL, VSP & Another ...Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయనది ఏమనగా, 1వ పిటిషనర్ కమారుడు, 2 మరియు 3 పిటిషనర్ల సోదరుడు అయిన కొంచాడ అభిషేక్ HSL, VSPలో ఉద్యోగం చేస్తూ చనిపోయినందున, డెత్, టెర్మినల్ బెనిఫిట్స్ వగైరాలు HSL నుండి రాబట్టుకోవడానికి మరియు Geojit Financial Services Ltd.లో తన పేర ఉన్న రూ. 5,75,129-65 షేర్ల మొత్తం రాబట్టుకోవడానికి పిటిషనర్లను చనిపోయిన కొంచాడ అభిషేక్‌నకు వారసులుగా భావించి, 1వ పిటిషనర్ పేర సెక్సెషన్ సర్టిఫికేట్ ఇప్పించమనికోరి పై పిటిషన్ దాఖలు చేసియున్నందున ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు ఉన్నయెడల తేది: **28-11-2022న ఉదయం గం. 10-30 ని॥లకు** పైకోర్టు వారి ముందు హాజరై అభ్యంతరములు తెలియజేయవలెను.

Y.PRATAP KUMAR
Advocate,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, AT : VISAKHAPATNAM
I.P.27/2022

Between:
Vempada Aruna Kumari,
W/o. Suri, age 32 years, R/at. D.No. 47-1-4, ISD Nagar, Dwarakanagar, Visakhapatnam-8. ...Petitioner
And :
Guddla Srinu & others
...Respondents

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioner filed the above I.P.No.27/2022 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court, at Visakhapatnam to declare her as an insolvent and the matter stands posted to **23-11-2022** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **23-11-2022** either in person or through an Advocate at **10:30 A.M.**

(By the Order of the Hon'ble II Addl. Senior Civil Judge Court, At Visakhapatnam)

M. RAGHURAM REDDY,
Advocate
Visakhapatnam,
Cell: 9398934314.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డు పరిధి ఆరిలోవ బాలాజీనగర్ వైసిపి కార్యాలయం వద్ద మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైసిపి నాయకులు ఇజ్జాడ సత్యనారాయణ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు ఈసిజి, సుగర్, బిపి, కేన్సర్ తదితర పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-భీమునిపట్నం : స్థానిక ఎస్‌విఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మానవ హక్కులు, సైబర్ నేరాలు అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల విభాగం రాష్ట్ర చైర్మన్ సిహెచ్ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న స్థాయిలోనే సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా యువత చైతన్యం వల్లనే సైబర్ నేరాలను కట్టడి చేయగలమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.మంజుల మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ జ్యోతి, డాక్టర్ ఎస్ అప్పలనాయుడు, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ రాజేశ్వరరావు, అధ్యాపకులు ఉమామహేశ్వరరావు, వెంకటరావు, సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం : ముసాయిదా ఓటరు జాబితాల పరిశీలన, కొత్త ఓటరు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ, ఓటరు నంబరుకు ఆధార్ అనుసంధానం, మృతులు, డబుల్ ఎంట్రీలు, షిఫ్టెడ్ తదితరాల నమోదు ప్రక్రియ అమలు తీరుపై పలు పోలింగ్ కేంద్రాలను ఆర్‌డిఒ ఎస్.భాస్కరరెడ్డి, తహశీల్దార్ కోరాడ వేణుగోపాల్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ కె.శ్రీనివాసరావు శనివారం సందర్శించారు. 19న ప్రారంభమైన ఈ ప్రత్యేక కార్యక్రమం 20తో ముగుస్తుందని వారు తెలిపారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి -ఆనందపురం : విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దుక్క అప్పలరాజు పేర్కొన్నారు. ఇండియా నెహ్రూ యువ కేంద్ర సంఘం భీమిలి బ్లాక్ ఆధ్వర్యంలో ఆనందపురం గాయత్రి డిగ్రీ కళాశాలలో వాలంటీర్ ఇంటెన్సీ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలన్నారు. ఇందుకు విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. నెహ్రూ యువ కేంద్ర జాతీయ వాలంటీర్ లోడగల అచ్చిబాబు, సురేష్, గారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓక్రిడ్జిలో ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక ఓక్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఉత్సాహంగా క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బిసిసిఐ పూర్వ చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కె ప్రసాద్ మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమేనని నొక్కి చెప్పారు. క్రీడలు ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అమిత్ జైన్, ప్రిన్సిపల్ భమిడిపాటి శైల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివిధ తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. మరికొన్ని ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

కేన్సర్‌ను ముందుగా గుర్తిస్తే నయం చేయొచ్చు

కేన్సర్ జయించిన వనితలతో మేయర్ హరి వెంకట కుమారి

ప్రజాశక్తి - ఆరిలోవ : కేన్సర్‌ను ముందుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని అపోలో కేన్సర్ విభాగం వైద్యులు పేర్కొన్నారు. ఆరిలోవ హెల్త్‌సిటీలోని అపోలో ఆంకాలజీ విభాగంలో శనివారం విక్టోరియస్ వనితలతో 'కేన్సర్ సర్వైవర్స్' అనే కార్యక్రమం చేపట్టారు. కేన్సర్‌తో పోరాడి జయించిన సుమారు 200 మంది వనితలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయ నిర్మల ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. వైద్యుల సూచనల మేరకు 40 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరూ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలన్నారు. అపోలో కేన్సర్ నిపుణులు డాక్టర్ సుమన్‌దాస్, డాక్టర్ ప్రవీణ్ అడుసమిల్లి, డాక్టర్ రమేష్ అలమూర్తి, డాక్టర్ జయశ్రీ కూన, డాక్టర్ హేమంత్ వర్మలు వ్యాధిని గుర్తించడం, చికిత్సపై అవగాహన కల్పించారు. అనంతరం క్యాన్సర్ జయించిన విక్టోరస్ వనితలతో ఆటల పోటీలు, మిమిక్రీ, మ్యాజిక్ షో వంటి కార్యక్రమాలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శాంతమ్మ, అపోలో సిఇఒ జె.రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్య విద్యార్థుల స్నాతకోత్సవం

ప్రజాశక్తి -తగరపువలస : సంగివలసలోని అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల 2016 (బిడిఎస్), 2019 బ్యాచ్ పీజీ (ఎండిఎస్) విద్యార్థుల స్నాతకోత్సవం శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.శ్యామ్‌ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైద్య రంగంలో విప్లవాత్మక మైన మార్పులు వస్తున్నాయని, వాటిని అంది పుచ్చుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. అనిల్ నీరుకొండ ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ సెక్రటరీ డిజ భరత్‌రెడ్డి, సిఇఒ, నిరంజన్ కుమార్, దంత, మెడికల్, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి, డాక్టర్ రాధా మాధవ్ త్రిపాఠి, డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ సిబా ప్రాన్సిస్, దంత వైద్య విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు. 2016 బ్యాచ్‌కు చెందిన 79 మంది యుజి విద్యార్థులు, 2019 బ్యాచ్‌కు చెందిన 12 మంది పీజీ విద్యార్థులు పట్టాలు పొందారు. వీరందరినీ అభినందించారు.

పట్టాలు పొందిన దంత వైద్య విద్యార్థులు

'రేడియాలజిస్ట్‌లకు శిక్షణలో ప్రపంచ రికార్డు'

ప్రజాశక్తి -మధురవాడ : వైద్య రంగంలో రేడియాలజికి సంబంధించి నూతన సాంకేతిక పరిజ్ఞానం, రేడియాలజీ పరీక్షా విధానాలపై దేశంలోని రేడియాలజిస్ట్‌లకు రెండు సంవత్సరాలుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఇండియన్ రేడియోలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ (ఐఆర్ఐఎ) ప్రపంచ రికార్డు నెలకొల్పిందని అసోసియేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ విఎన్.వరప్రసాద్ తెలిపారు. దేశంలో తొలిసారిగా విశాఖలో రాయల్ కాలేజ్ ఆఫ్ రేడియాలజిస్ట్స్‌కు చెందిన యుకె నిపుణులతో గీతం జిమ్సర్‌లో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల పర్యవేక్షణకు విశాఖ వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో పలు ఆసక్తి కర అంశాలను వెల్లడించారు. వైద్యకళాశాలలు భౌగోళికంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉండటంతో వైద్యవిజ్ఞానం పొందడంలో విద్యార్థుల మధ్య తారతమ్యాలు ఉంటున్నాయని తెలిపారు. ఈ లోటును పూడ్చడానికి ప్రపంచ దేశాలలోని రేడియాలజీ నిపుణులతో దేశంలోని వైద్య విశ్వవిద్యాలయాలలో రేడియాలజీ కోర్సు అభ్యసించేవారికి ఆన్‌లైన్ ద్వారా శిక్షణఇవ్వడంతో పాటు పరీక్షలను సహితం నిర్వహించామని ఆయన వెల్లడించారు.

రేడియో డయాగ్నసిస్ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కారణంగా కేన్సర్ వంటి మహమ్మారి బారిన పడుతున్న వారికి టార్గెటెడ్ థెరపీ అందుబాటులోకివస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో జిమ్సర్ రేడియాలజీ విభాగం అధిపతి డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం

ప్రజాశక్తి -ఆనందపురం : 'మరుగుదొడ్లను వాడదాం.. బహిరంగ మలవిసర్జన నిర్మూలిద్దాం' అని శనివారం ఆనందపురం హైస్కూల్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినం సందర్భంగా ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ శివప్రసాద్ ఆధ్వర్యాన స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జన చేయవద్దన్నారు. బహిరంగ ప్రదేశాలు చెత్త వెయ్య వద్దని కోరారు. ఇంటిలోని తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామాల్లో ఉన్న హరిత రాయబారులకు అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కార్తీక్, పంచాయతీ గ్రామ కార్యదర్శి శ్రీరామ్మూర్తి (బాబీ), సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

చంద్రబాబుకు 2024 ఎన్నికలే చివరివి : వైసిపి

ప్రజాశక్తి -భీమునిపట్నం : టిడిపి అధినేత చంద్రబాబుకు 2024 ఎన్నికలే చివరి వంటూ స్థానిక వైసిపి నాయకులు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జివిఎంసి నాలుగో వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెదబాబు, ఒకటో వార్డు వైసిపి అధ్యక్షులు జగుపిళ్ల ప్రసాద్ మాట్లాడుతూ, కర్నూలులోని ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాల్లో జరిపిన టిడిపి రోడ్ షోల్లో చంద్రబాబు తన ప్రసంగంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఏడాదిన్నర ముందే చంద్రబాబు తన ఓటమిని అంగీకరించారని ఎద్దేవాచేశారు. మిక్కిలి ప్రజా దరణ పొందుతున్న జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పడు, నాయకులు ఎం.లక్ష్మణరావు, జి మధునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన సహాయకులకు శిక్షణ

ప్రజాశక్తి-ఆనందపురం : భీమునిపట్నం సబ్ డివిజన్‌లోని మూడు మండలాల వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు ఆనందపురం మండల వ్యవసాయ కార్యాలయంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖాధికారి పి స్వాతి మాట్లాడుతూ, రైతులకు మేలు చేసేలా క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సమీకృత సాగు నీరు, వ్యవసాయ పరివర్తన పథకం ఆయకట్టు పరిధిలో ఉన్న గ్రామాలలో ఉద్యాన శాఖకు సంబంధించి పథకాలను, రాయితీల గురించి వివరించారు. ఈ పథకాలకు అనుగుణంగా రైతులను గుర్తించి, రైతుల అభిప్రాయాలను, చేసే పనులను డాక్యుమెంట్స్ ద్వారా ఉద్యాన శాఖ వారికి అందజేయాలన్నారు. .

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఆరిలోవ : బాలల హక్కులను పరిరక్షించడంలో అందరూ భాగస్వాములు కావాలని బాల వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపక గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యాన తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిడికె భవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నరవ ప్రకాశరావు మాట్లాడుతూ ఏ దేశానికైనా బాలలే తరగని సంపద అన్నారు. వారి రక్షణకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు.

గల్లంతైన వారి కోసం గాలింపు

ప్రజాశక్తి -భీమునిపట్నం : భీమిలి బీచ్‌లో శుక్రవారం గల్లంతైన సంగివలస అనిల్ నీరుకొండ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు వేమాల సూర్యవంశీ, కుడితి సాయి ఆచూకీ కోసం గజ ఈత గా ళ్లు, స్పీడ్ బోట్లు, హెలికాప్టర్ సాయంతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. శనివారం నాటికి కూడా వారి ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు బీచ్ లైట్ హౌస్ పక్కనే టెంట్ వేసుకొని చలిలో సైతం ఎదురు చూస్తున్నారు. గల్లంతైన తమ కుమారులు సజీవంగా ఒడ్డుకు చేరుతారేమోనన్న గంపెడాశతో తల్లిదండ్రులు ఎదురుచూస్తున్న పరిస్థితులు చూపరులను కలచి వేస్తున్నాయి.

విద్యతో మహిళల జీవితాల్లో వెలుగు

ప్రజాశక్తి -ములగాడ : విద్య వల్ల సామాజిక దురాచారాలు, అంతమవుతాయని, మహిళల స్థితిగతులు బాగుపడతాయని, వారి జీవితాల్లో వెలుగులు వస్తాయని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఐపిఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల గ్రంథాలయం ఆధ్వర్యాన శనివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా అభివృద్ధికి విద్య, చైతన్యం, ఆర్థిక స్వావలంబన, రాజకీయ అధికారం ఎంతో అవసరం అన్నారు. మహిళలు విద్యావంతులై, సంఘాలుగా ఏర్పడి, తమ సమస్యలపై పోరాడడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాధికారి జి.శిరీష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారి వై.అనసూయదేవి, తెలుగు అధ్యాపకులు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

చెత్త పన్ను వసూలు ఆపాలని వినతి

ప్రజాశక్తి-గాజువాక : జివిఎంసి 76వ వార్డు పరిధి రామచంద్ర నగర్ రిక్షా కాలనీలో వాలంటీర్లు ఇంటింటికీ వచ్చి బలవంతంగా చెత్త పన్ను వసూలు చేయడం అన్యాయమని, దీన్ని ఆపాలని సిఐటియు ఆధ్వర్యాన శనివారం వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎం.రాంబాబు మాట్లాడుతూ, రిక్షా కాలనీలో వాలంటీర్లు ఇంటింటికీ వచ్చి బలవంతంగా ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేయడం అన్యాయం అన్నారు. సంవత్సరానికి రూ.750 కట్టాలని చెప్పడం దుర్మార్గమన్నారు. చెత్త పన్ను రద్దు చేయకపోతే భవిష్యత్తులో ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ కార్యదర్శి డి రమణ, రాముడు, జనార్థన, రాజారావు, త్రినాథ్ పాల్గొన్నారు.

మైన్స్‌లో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సభ్యుల పర్యటన

ప్రజాశక్తి-ఉక్కునగరం : మాధవరం, జగ్గయ్యపేట మైన్స్‌లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం అసోసియేషన్ సభ్యులు పర్యటించారు. యూనిట్ హెడ్ శివకుమార్, బియుబిఎస్.రాజులతో మాట్లాడి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కోసం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సూచనలు చేశారు. మాధవరంలో కోతలు బెడదపై చర్యలు చేపట్టాలని, టౌన్ షిప్‌కు వద్దుగుడెం వెళ్లే రహదారిని బాగు చేయాలని, అంబేద్కర్ విగ్రహానికి ప్లక్చర్, పార్కును బాగుచేయాలని, అసోసియేషన్ ఆఫీస్ రూమ్‌ను ఆధునికీకరణ చెయ్యాలని, గ్రీవెన్స్ రిజిస్టర్‌లను తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొండా తౌడన్న, బయ్యే మల్లయ్య, ఎస్.సత్యనారాయణ, ఎల్‌వి.రమణరావు, కెవి.రత్నం, మోరి గణేష్, పుల్లారావు, వేణు గోపాలరావు, లక్ష్మణ మూర్తి, అప్పారావు, ఎస్ మోహన్ బాబు, పైడి కొండలరావు, కిషోర్ సింగ్, బిడి నాయక్ పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రణాళికలు : స్పీకర్

ప్రజాశక్తి-సీతమ్మధార : బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రణాళికలతో అడుగులు వేసినప్పుడే వారి మోముల్లో దివ్య కాంతులు చూడగలమని ఏపి అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బాలల వారోత్సవాల్లో భాగంగా శనివారం సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ మైదానంలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, రామ్‌కీ ఫౌండేషన్, సీడ్ చైల్డ్ లైన్, జివిఎంసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన నగరానికి చెందిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు బాలల హక్కులు చట్టాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ, పిల్లల కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని, వాటిని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వాలతో పాటు యావత్ సమాజంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ చైర్ పర్సన్ ప్రొఫెసర్ శాంతాసిన్హా, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, కేసలి అప్పారావు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత

ప్రజాశక్తి-సీతమ్మధార: ఉత్తర నియోజకవర్గంలో అనారోగ్యం బారినపడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన రూ.12.15 లక్షలను 12 మందికి వైసిపి సమన్వయకర్త కెకె.రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహృదయంతో ఆరోగ్యశ్రీలో సుమారు 2,396 వ్యాధులను చేర్చారని తెలిపారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందజేస్తున్నారని చెప్పారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నియోజకవర్గంలో సుమారు రూ.2.90 కోట్లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ.రెహ్మాన్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, పి.ఉషశ్రీ, వి.ప్రసాద్ పాల్గొన్నారు.

శారదాబాయ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైద్యులు, కుటుంబీకులు

శారదాబాయ్‌కి శ్రద్ధాంజలి

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రొఫెసర్, కెజిహెచ్ ప్రసూతి, గైనకాలజీ హెచ్ఒడి కీర్తిశేషులు కండివల్లి శారదా బాయ్‌కి ప్రొఫెసర్లు, డాక్టర్లు శ్రద్ధాంజలి ఘటించారు. శారదాబాయ్ ఈ నెల 9వ తేదీన మృతిచెందడంతో శనివారం దసపల్లా హోటల్‌లో సంస్మరణ దినం నిర్వహించారు. కెజిహెచ్ డాక్టర్లు, ప్రొఫెసర్లు, సిబ్బంది, డాక్టర్ అర్జున, డాక్టర్ ఉదయ్‌కుమార్ తదితరులు హాజరై నివాళులర్పించారు. కెజిహెచ్‌లో గతంలో సూపరింటెండెంట్‌గా పనిచేసిన మధుసూదనబాబు మాట్లాడుతూ, కెజిహెచ్‌లో ఆమె చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కుమారుడు హరిదీపక్, కుమార్తె భవ్య అమూల్య, అల్లుడు రూపిక్ భారతి ఉన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై వీధి నాటిక

ప్రజాశక్తి -కంచరపాలెం : జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం నిర్వహణలో తేజస్విని ఆర్ట్స్ ఆధ్వర్యాన దివాకర్ దర్శకత్వంలో హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ కోసం 'కింగ్ లాంటి కుర్రాడు' వీధి నాటికను కాన్వెంట్ జంక్షన్, దువ్వాడ రైల్వే స్టేషన్ ప్రాంతంలో కళాకారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జి.ఢిల్లీశ్వరి, ఆర్.గణేష్, రమణ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

సిఐటియు మహాసభలకు
రూ.20 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గాజువాక : సిఐటియు మహాసభలు సందర్భంగా జివిఎంసి 76వ వార్డు పరిధి రామచంద్రనగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ మొత్తాన్ని జోన్ నాయకులు ఎం.రాంబాబు, రమణకు అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, మహాసభలకు బిల్డింగ్ కార్మికులు సాయం చేయడంపై సిఐటియు తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి హక్కులు సాధన కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రినాధరావు, మన్మధరావు, అర్జున్, రాజారావు, గణేష్, నాయుడు, ఎం.త్రినాథ్, కార్మికులు పాల్గొన్నారు.

రాంబాబుకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్న భవన నిర్మాణ కార్మిక నేతలు

దళితహక్కుల రక్షణకు ఐక్యంగా ఉద్యమిద్దాం

ప్రజాశక్తి -కంచరపాలెం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల హక్కులపై దాడులు చేస్తున్నాయని, వాటి రక్షణకోసం దళిత సంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమానికి సిద్ధం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు వైటి.దాసు పిలుపునిచ్చారు. కెవిపిఎస్ విశాఖ జిల్లా 4వ మహాసభ కంచరపాలెంలో ఆర్పి.రాజు ప్రాంగణం, బివిఎన్.ఆర్.భవనంలో నిర్వహించారు. అధ్యక్షవర్గంగా వైటి.దాసు, బి.లక్ష్మి, వై.రాజు వ్యవహరించారు. ముందుగా ఆర్.పి.రాజు చిత్రపటానికి పులమాలవేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా వై.టి.దాసు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో దళితులు, గిరిజనులపై భౌతిక దాడులు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో దళితుల హక్కుల రక్షణకోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

మహాసభ అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం.సుబ్బన్న, టి.చిరంజీవిని ఎన్నుకున్నారు. ఆఫీస్‌బేరర్స్‌గా వైటి.దాసు, బి.లక్ష్మి, బి.కిరణ్, ఐసిహెచ్.నాయుడు, వై.కృష్ణ, వై.రాజు, కె.వెంకటరావు, కె.పెంటారావు, గణేష్, ఎంవి.ప్రసాదరావు, ఎన్.సింహాచలం, బి.జగదీష్‌తో పాటు మరో 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో స్వరకల్పన కళాబృందం కళాకారులు రాంబాబు, సువర్ణరాజు, ఎండి.స్వామి, శ్రీనివాసులు, వరకుమార్ ప్రదర్శించిన కళారూపకాలు ప్రతినిధులను ఆకట్టుకున్నాయి.

'చంద్రబాబుది దిగజారుడు రాజకీయం'

ప్రజాశక్తి-యంత్రాంగం

సీతమ్మధార : రాయలసీమ సభలో చంద్రబాబు మాటలు ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ఆరోపించారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ వెళ్లి అక్కడ యువకులను, ప్రజలను బెదిరించడం చంద్రబాబు అహంకార ధోరణికి అద్దంపడుతుందన్నారు. సొంత పుత్రుడు, దత్త పుత్రుడు, తోకపార్టీల వల్ల ఉపయోగం లేదని ఇప్పుడు ప్రజలను రెచ్చ గొట్టి శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బహిరంగ సభల ద్వారా కులాలను ప్రస్తావించడం, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చెయ్యాలని కోరడం చంద్రబాబు దిగజారుడు విధానాలకు నిదర్శనమన్నారు. మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని భావించకుండా కొంతమంది వ్యక్తుల ఆస్తులు సంరక్షణే ధ్యేయంగా పనిచేసి అమరావతిని రాజధాని చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : చంద్రబాబు విద్వారంగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే అదీప్ రాజ్ అన్నారు. రాంపురం వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూలు సభలో ఇవి నాకు చివరి ఎన్నికలని,

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కెకె.రాజు

వైసిపి నాయకులను తరిమి కొడదామని చంద్రబాబు మతిభ్రమించిన మాటలు ఆడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వైసిపి విజయం సాధిస్తుందనే భయాందోళనలో టిడిపి నాయకులు ఉన్నారని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు భగవాన్ జయరాం, నక్క కనకరాజు, ఆదిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

మాటల్లో హుందాతనం ఉండాలి

పద్మనాభం : సభలు సమావేశాల్లో చంద్రబాబు హుందాతనంగా మాట్లాడి ప్రజల్లో గౌరవం పొందాలి తప్ప దిగజారుడుతనంగా మాట్లాడకూడదని పద్మనాభం మండల వైసిపి అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు హితవుపలికారు. శనివారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కర్నూలు సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి చెప్పు చూపించడం దారుణమన్నారు.

సచివాలయాన్ని జోనల్ కమిషనర్ సందర్శన

ప్రజాశక్తి-పెందుర్తి : 489వ నెంబర్ సచివాలయాన్ని జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడు శనివారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. కొంతమంది విధుల్లో కనిపించకపోవడంపై వివరణ కోరారు. యూనిఫామ్ ధరించని వారికి జరిమానా విధించారు. సచివాలయాలకు సకాలంలో హాజరుకాకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సూపరింటెండెంట్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో మామిడిలోవ

సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు (చంటి)

ప్రజాశక్తి -ఆనందపురం : మండల కేంద్రానికి శివారులో ఉన్న మామిడిలోవ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు (చంటి) తెలిపారు. ఏడాదిన్నర పాలనలో పంచాయతీ అభివృద్ధిపై ఆయన మాట్లాడారు. మామిడిలోవ గ్రామపంచాయతీ ప్రజలు తమపై నమ్మకంతో రెండు పర్యాయాలు సర్పంచులుగా తమ కుటుంబానికి అవకాశం కల్పించారని తెలిపారు. పార్టీలకతీతంగా అభివృద్ధే ధ్యేయంగా పంచాయతీలో పనులు చేపడుతున్నామని చెప్పారు. సుమారు రూ.67 లక్షలతో పెద్దదబ్బంద, ఎంజిఆర్.పురం ఎస్‌టి కాలనీ, మామిడిలోవ, మన్నిపాలెం గ్రామాలలో ఇంటింటి కుళాయిలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. దబ్బంద గ్రామంలో అసంపూర్ణంగా ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని పూర్తి చేస్తామన్నారు.

దబ్బంద బీసీ కాలనీ, మామిడిలోవ పాత ఊరులో ఇంటింటి కుళాయిలు, ఇందిరమ్మ కాలనీలో కమ్యూనిటీ హాలు, పెద్ద దబ్బందలో వీధిలైట్లు, శొంఠ్యాం జగనన్న కాలనీ నుంచి దిబ్బమీదపాలెం గ్రామం వరకు వీధిలైట్లు, శ్మశాన వాటికలో షెడ్లు, బోరు ఏర్పాటుకు నిధులు అవసరం ఉంటాయని తెలిపారు. దశలవారీగా వీటిని పరిష్కరిస్తానని చెప్పారు.

పంచాయతీకి రావాల్సిన 14వ ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బిల్లుల బకాయిల పేరుతో తీసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల హక్కులను హరిస్తోందని ఆరోపించారు. గ్రామంలో పాలకవర్గంతో సంబంధం లేకుండా నిధులను ఖర్చు చేయిస్తున్నారని, వాలంటీర్ వ్యవస్థ వచ్చిన తర్వాత సర్పంచుల ప్రాధాన్యత తగ్గిపోయిందని ఆరోపించారు.

గోల్డ్ మెడల్ అందుకుంటున్న అప్పారావు

పవర్ లిఫ్టింగ్‌లో
అప్పారావుకు గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి-గాజువాక : నేపాల్‌లో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు జరిగిన ఎస్‌బికెఎఫ్ 7వ ఇంటర్నేషనల్ గేమ్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్టీల్‌ప్లాంట్ బిఎఫ్ విభాగానికి చెందిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండిబోయిన అప్పారావు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీల్లో వివిధ దేశాల నుంచి 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో అప్పారావు గోల్డ్ మెడల్ సాధించడంపై పలువురు అభినందనలు తెలిపారు.

'కొయిలాడ'కు సత్కారం

ప్రజాశక్తి-గాజువాక : కరోనా కష్టకాలంలో కోయిలాడ శ్రీనివాసరావు అందించిన సేవలను గుర్తించి ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యాన రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరి చందన్ పేరున అందించే అవార్డును కోయిలాడకు శనివారం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ వై.శివనాగేంద్రరెడ్డి మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో కూడా ప్రతి మండలానికి, మారుమూల గ్రామాలకు వెళ్లి సుమారు 500 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియన్ రెడ్ క్రాస్‌కు ఇచ్చారని తెలిపారు. శ్రీనివాసరావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి రవి కుమార్, రంజిత్ కుమార్, దాసరి బుజ్జి పాల్గొన్నారు.

చెకుముకి సంబరాలు

ప్రజాశక్తి -గాజువాక : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన గాజువాకలో శనివారం చెకుముకి సంబరాలు నిర్వహించారు. డిప్యూటీ డిఇఒ గౌరీ శంకర్, జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ రాజారావు హాజరై, ఇలాంటి సంబరాలు చేయడాన్ని అభినందించారు. ఈ సందర్భంగా స్వామి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో జోనల్ లెవెల్‌లో ప్రథమ బహుమతిని సాధించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూలు కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

కెకె.రాజుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సీతమ్మధార : 2024 ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కెకె.రాజును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో నియోజకవర్గం పరిధిలోని మసీదు పెద్దలు మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ.రెహ్మాన్ ఆధ్వర్యాన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కెకె.రాజుకు తమ మద్దతు తెలియజేశారు. గెలుపునకు తామంతా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎచ్ పారుఖీ, కెవి బాబా, షేక్ జుబేర్, షేక్ బాబ్జి, ఆఫ్రోజ్, రహంతుల్లా బేగ్, నవాబ్, బాబ్జాన్, మునీర్ బాబా, ఎమ్‌డి గౌస్, ఉమర్, కాలేషా, గౌస్, జిలాని పాల్గొన్నారు.

కాయల వెంకటరెడ్డికి సత్కారం

ప్రజాశక్తి-సీతమ్మధార : వేమన రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డిని ఘనంగా సత్కరించారు. వేమన రెడ్డి సంక్షేమ సంఘం జనరల్ బాడీమీటింగ్ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యాన నిర్వహించారు. కాయల వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నీలాపు రమణారెడ్డి, పులగం సూర్య నారాయణరెడ్డి, గొరుసు బాలాజీ, నీలాపు వివేకానంద రెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, బాలిరెడ్డి, బోర కుమార్‌రెడ్డి, కరుణాకర రెడ్డి పాల్గొన్నారు.

జెట్టీ నిర్మించకుంటే చేపల వేట సాగేదెలా ?

రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్

ప్రజాశక్తి - రాంబిల్లి

మత్స్యకారులకు జెట్టీ నిర్మించకుంటే వారు చేపల వేట ఎలా చేసుకుంటారని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ ప్రశ్నించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేవల్ బేస్ నిర్వాసితులు నేవీ మెయిన్ గేట్ ముందు చేపట్టిన ఆందోళన శనివారం నాటికి 20వ రోజుకు చేరింది. ఆందోళన శిబిరాన్ని సందర్శించిన ప్రసాద్ మాట్లాడుతూ మత్స్యకారులు చేస్తున్న పోరాటం న్యాయమైనదని, ఈ సమస్యలు తనకు 13 సంవత్సరాలుగా తెలుసని చెప్పారు. నావీ ప్రాజెక్టు కోసం భూములు, నదులు ఇచ్చి నిర్వాసితులకు న్యాయం చేయకపోవడం తనకు చాలా బాధ అనిపించిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చొరవతో, మంత్రి అమర్నాథ్ దృష్టికి ఈ సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

ఐద్వా సంఘీభావం

ఈ ధర్నా శిబిరాన్ని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్.అరుణ, నాయకులు ఆర్.లక్ష్మి, జి.లక్ష్మి శనివారం సందర్శించి నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు

ధర్నాకు సంఘీభావం తెలియజేసి మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి అరుణ, గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్

మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు వలన ఉపాధి కోల్పోయిన నిర్వాసితుల్లో సగభాగమైన మహిళలకు పురుషులతో సమానమైన ప్యాకేజీలు అందించాలని, నిర్మాణ పనులు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇన్ని సంవత్సరాలుగా నిర్వాసితులు సమస్యలు పరిష్కరించకపోవడం ప్రభుత్వాలకు తగదన్నారు.

ఆశించిన విధంగా లేని మినిట్స్ కాపీ

ధర్నా శిబిరాన్ని జిల్లా మత్స్యశాఖ జెడి లక్ష్మణరావు, తహశీల్దారు భాగ్యవతి సందర్శించారు. ఈ నెల 18న అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వాసిత గ్రామ పెద్దలు, ఎమ్మెల్యే రమణ మూర్తిరాజు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు మినిట్స్ కాపీని ధర్నా శిబిరంలో చదివి వినిపించారు. మినిట్స్ కాపీలో నిర్వాసితులు ఆశించిన ఫలితాలు లేకపోవడంతో ఎనిమిది గ్రామాల పెద్దలు తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడు నాయుడు, 8 గ్రామాల పెద్దలు, వేలాదిమంది నిర్వాసితులు పాల్గొన్నారు.

చెకుముకి ప్రశంసా పత్రాలు చూపుతున్న ఎంపికైన విద్యార్థులు

జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు సెయింట్ జాన్స్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-కశింకోట : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 18న జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీల్లో సెయింట్ జాన్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలకు చెందిన ఎ.మేఘనశర్మ, పి.సత్యనాగచైతన్య, బి.గ్రీష్మితా జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిని శనివారం పాఠశాలలో స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబెల్ కుమార్, కరస్పాండెంట్ బత్తుల అనురాధ, ప్రిన్సిపాల్ శైలజా, ఉపాధ్యాయులు అభినందించారు.

'పురాతన సంప్రదాయాలను కొనసాగించాలి'

ప్రజాశక్తి-అనకాపల్లి : పురాతన సంప్రదాయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు అన్నారు. గవరపాలెం సంతబయలు పెదరామ తోడ పెద్దల సంఘం ఆడారి నూకయ్య సేవ గరిడి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తోడ పెద్దల ఊరేగింపును వీరభద్రరావు దంపతులు, వారి కుమారుడు దాడి రత్నాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దాడి మాట్లాడుతూ పదివేల మందికి అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదరామ తోడపెద్దల సంఘం నాయకులు ఆడారి జగన్నాథరావు, ఆడారి నాగభూషణం, వివి రమణమూర్తి, దాడి జగన్ ప్రభాకర్, దాడి జయవీర్, జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కరరావు, జిల్లాలోని 45 తోడపెద్దల సేవా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాపులుప్పాడకు చెత్త తరలింపు

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండల కేంద్రం మునగపాక పంచాయతీ డంపింగ్ యార్డులో భారీగా పేరుకుపోయిన చెత్తను విశాఖలోని కాపులుప్పాడకు లారీల్లో తరలించే కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ దిమ్మల అప్పారావు మాట్లాడుతూ తడి చెత్తను తడి పొడి కేంద్రాల ద్వారా ఎరువుగా రూపొందించి పంటలకు ఉపయోగపడే విధంగా 25 కేజీల బ్యాగులలో ప్యాక్ చేసి రైతులకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు.

పార్వతీపరమేశ్వరులకు ఆభరణాల వితరణ

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చెయ్యపేట మండలం వడ్డాది రామలింగేశ్వరాలయంలోని పార్వతీ పరమేశ్వరులకు వెండి నాగాభరణం, బంగారు ముక్కుపుడక విరాళంగా ఇచ్చారు. డి.దేవి, దేవీ ప్రసాద్ దంపతులు తమ సొంత నిధులు లక్షా 30 వేల రూపాయలతో వీటిని తయారు చేయించి అర్చకులు రాంపల్లి నాగేశ్వరరావుకి అందజేశారు. శనివారం కార్తీక ఏకాదశి సందర్భంగా అర్చకులు రుద్రాభిషేకం పూజలు చేసి వీటిని పార్వతీ పరమేశ్వరులకు అలంకరించారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

మండలంలో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని గున్నెంపూడి, పెద్దమదిన గ్రామ సచివాలయాలను అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి శనివారం తనిఖీ చేశారు. జగనన్న హౌసింగ్ కాలనీలను, సచివాలయాల్లో రికార్డులను, ఆర్‌బికె, వెల్‌నెస్ సెంటర్లను పరిశీలించారు. భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. పనులు పూర్తి చేస్తే బిల్లులు అందిస్తామని చెప్పారు. ఆయా గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ సక్రమంగా అమలయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు అంబేద్కర్, ఎంపీడీవో సువర్ణ రాజు గున్నెంపూడి సర్పంచ్ ముచ్చకర్ల హరిణి అప్పారావు పాల్గొన్నారు.

వైసిపివి కక్షపూరిత రాజకీయాలు : పైలా

ప్రజాశక్తి - కె.కోటపాడు : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి, మాడుగుల నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని, ఎవరైతే ఎదురు తిరుగుతారో వాళ్ళపై కక్షగట్టి అక్రమ కేసులను బనాయిస్తున్నారని టిడిపి మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పూసంత కూడా లేదన్నారు. నియోజకవర్గంలో బూడి ముత్యాలనాయుడు నాయకత్వంపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని, స్వయానా వైసిపి కార్యకర్తలే తనకు ఫోన్లు చేసి వారి బాధలను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఓటు అనే ఆయుధంతో వైసిపికి బుద్ధి చెప్పి టిడిపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

60 మంది రోగులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి- దేవరాపల్లి : విశాఖపట్నం సద్గురు చిన్మయ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మండలంలోని కాశీపురం గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు 60 మంది రోగులకు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వారిలో 20 మందికి ఆపరేషన్ నిమిత్తం ఎంపిక చేయగా, మరో 30 మందికి కంటి అద్దాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగ్రా అప్పలరాజు, సత్యనారాయణ, పి.రమణ, టి.ఆదినారాయణ, ఆదిరెడ్డి చిన కన్నబాబు, తేడా చిన్నారావు, పైలా యువసేన మండల అధ్యక్షుడు గట్రెడ్డి కొండలరావు పాల్గొన్నారు.

క్రిమినల్ కేసుల్లో నేర స్థలాల సందర్శన

జిల్లా నేర సమీక్షలో ఎస్‌పి గౌతమిశాలి ఆదేశం

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి గౌతమిశాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

క్రిమినల్ కేసుల్లో స్టేషన్ హౌస్ అధికారులు విధిగా నేర స్థలాన్ని సందర్శించి సమగ్ర దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశించారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో శనివారం జిల్లా నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదుదారులు స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, వారిచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి హోటళ్ళు, లాడ్జిల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా రెండోసారి చేసిన వారిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన అనకాపల్లి పట్టణ సిఐ మోహన్‌రావు, ట్రాఫిక్ సిఐ శ్రీను, ఎలమంచిలి సిఐ గఫూర్, రాంబిల్లి ఎస్ఐ దీనబంధు, ఎలమంచిలి టౌన్ ఎస్ఐ పాపి నాయుడు, కె.సన్నిబాబు, అనకాపల్లి పట్టణ ఎస్సైలు సత్యనారాయణ, దివాకర్, వెంకన్న సింహాచలం, ఐటీ కోర్ టీం రాంబాబు, డిసిఆర్‌బి కె.సన్నిబాబును ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విజయభాస్కర్, అనకాపల్లి, నర్సీపట్నం, పరవాడ డిఎస్‌పిలు బి సునీల్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాసరావు, డిఎస్‌పి మళ్ళ మహేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఎంవిఆర్ ఆధ్వర్యాన తీర్థయాత్రలు

తిరుపతి బయలు దేరిన మహిళలతో ముత్యాల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తిరుమల తీర్థయాత్రకు ప్రత్యేక బస్ ఏర్పాటు చేశారు. ఈ తీర్థయాత్రను శనివారం స్థానిక నరసింగరావుపేట ఎంవిఆర్ ట్రస్ట్ కార్యాలయం వద్ద వెంకటేశ్వరరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల యాత్రకు మొదట ఒక బస్సుతో ప్రారంభమై 50 బస్సుల ద్వారా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని భక్తులను తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 7 గంటలకు ఎంవిఆర్ తీర్థయాత్ర బస్సు బయలుదేరుతుందన్నారు.

బుచ్చయ్యపేట : కార్తీక మాసోత్సవాల సందర్భంగా వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తన సొంత నిధులతో భక్తులకు ఉచిత తీర్థయాత్రలు ఏర్పాటు చేశారు. రాజాం గ్రామం నుండి 53 మంది మహిళలను తమ బస్సులో అన్నవరం, సింహాచలం, బొజ్జన్నకొండకు తీసుకెళ్లారు. వారికి అవసరమైన అల్పాహారం, భోజన ఏర్పాటు చేశారు. ఎంవిఆర్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా జట్లుకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి- కశింకోట : ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యాన ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో స్థానిక డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబర్చి అనకాపల్లి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. షటిల్ బ్యాడ్మింటన్ బాలుర అండర్-17 విభాగంలో బి.వరప్రసాద్, లాంగ్ జంప్‌లో జామవా డేనియల్, బాలుర అండర్-14 టెన్నికాయిట్‌లో బి.రోహిత్ ఎంపికయ్యారు. వీరిని శనివారం పాఠశాల ప్రార్థనా సమయంలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీధర్‌రెడ్డి, పీడీ వి.ప్రభాకరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

వరిలో సుడిదోమపై జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి -కశింకోట : ప్రస్తుత ప్రస్తుత వాతావరణం పరిస్థితుల్లో వరిపంటపై సుడిదోమ వ్యాపించిందని, దీనిపై జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి లీలావతి అన్నారు. మండలంలోని కశింకోట, బయ్యవరం రైతు భరోసా కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. రైతు భరోసా కేంద్రాల్లో సున్నా వడ్డీ పంట రుణాలు లిస్ట్ ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుడిదోమ నివారణకు పైమెట్రోజిన్ 120 గ్రాములు ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. పిఎం కిసాన్ ఈకేవైసీ రైతులందరూ తప్పనిసరిగా చేయించుకోవాలని లేకుంటే 13వ దఫా డబ్బులు రావడం ఆగిపోతాయని తెలిపారు. ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద నుండి రసీదులు తీసుకోవాలన్నారు.

హరిదాసులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తున్న హరిదాసులను ప్రభుత్వం ఆదుకోవాలని నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సూదికొండ మాణిక్యాలరావు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో సుమారు 200 మంది హరిదాసులు ఉన్నారని, ఏడాదిలో కేవలం రెండు మూడు నెలల మాత్రమే పని ఉంటుందని చెప్పారు. హరిదాసు మైచర్ల అప్పారావు మాట్లాడుతూ హరిదాసు వృత్తిలోకి వచ్చేందుకు యువత సుముఖత చూపలేదని, భవిష్యత్తులో ఈ వృత్తి కనుమరుగయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. హరిదాసులకు గుర్తింపుకార్డులు, పింఛన్ ఇవ్వాలని, వారిని బీసీ డి నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.

రిక్షా కార్మికులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : సీమాంధ్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో పలు చోట్ల ఉన్న రిక్షా కార్మికులను గుర్తించి వారికి శనివారం దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జొన్నకోట చెన్నమూర్తి, రిక్షా కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు సూదికొండ మాణిక్యాలరావు, జొన్నకోట ఉమా, కె.కిరణ్ కుమార్, ద్వారపూడి కృష్ణ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో కవి సమ్మేళనం

ప్రజాశక్తి-అనకాపల్లి : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక శాఖ వీధి గ్రంథాలయంలో అనకాపల్లి సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో కన్వీనర్ ఇమ్మడిశెట్టి చక్రపాణి అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించారు. గ్రంథాలయాలు-పుస్తకాలు అనే అంశంపై జరిగిన కవి సమ్మేళనం ప్రముఖ కవి మాధవి సనారా నిర్వహించారు. ఈ సందర్భంగా కవులను గ్రంథాలయ అధికారి బి శ్రీనివాసరావు సత్కరించారు. కార్యక్రమంలో పద్య కవులు ధన్వంతరి, కవులు రంగబాబు, సాయిబాబా, కోరాడ అప్పలరాజు, జిఎల్ఎన్ శాస్త్రి, డిఎల్ నారాయణ, బుద్ధ వీరునాయుడు, కోయిలాడ రామ్మోహన్ రావు, రాజా గణేష్, షేక్ బాషా ఇతర కవులు పాల్గొన్నారు.

తైపురం సర్పంచ్‌కు పితృవియోగం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని తైపురం సర్పంచ్ ముచ్చకర్ల శ్రీను తండ్రి ముచ్చకర్ల అర్జునరావు మృతి చెందారు. అర్జునరావు శుక్రవారం రాత్రి తైపురంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుండి జారిపడి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు అనకాపల్లి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆయన మృతి చెందాడు. శనివారం జడ్పిటిసి దొండా రాంబాబు, ఎంపిపి నాగేశ్వరి దేవి, వైసిపి నాయకుడు అచ్చం నాయుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మరిసా నాని, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అర్జునరావు భౌతిక కాయాన్ని సందర్శించి సర్పంచ్ శ్రీనుకు తమ సంతాపాన్ని తెలిపారు.

గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : ప్రభుత్వం ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని మునగపాక సర్పంచ్ సర్పంచ్ దిమ్మల అప్పారావు అన్నారు. మునగపాక-2 సచివాలయంలో శనివారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ బి.మంజూష, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దేవకాంత, హెల్త్ సూపర్వైజర్లు ఉమా మహేష్, వైద్య సిబ్బంది ఎం లక్ష్మి, ఆర్ సంతోషి, జి మంగ, సునీత, పాల్గొన్నారు.

రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

టిడిపికి ఇవే ఆఖరి ఎన్నికలు

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు

ప్రజాశక్తి- దేవరాపల్లి

రానున్న ఎన్నికలు టిడిపికి ఆఖరి ఎన్నికలని, ఈ విషయాన్ని చంద్రబాబే స్వయంగా చెబుతున్నారని, క్యాడర్ అంతా ఇదే భావనలో ఉన్నారని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. దద్దమ్మలు, సన్నాసులు ఆ పార్టీలో ఉన్నారని, అందుకే ఆ పార్టీ అంతానికి వచ్చేసిందని పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విశాఖ పరిపాలన రాజధాని అనగానే పెయిడ్ ఆర్టిస్టుల చేత చంద్రబాబు నాటకాలు ఆడిస్తున్నారని, అందుకే జనాలు ఎక్కడికి వెళ్ళినా గుడ్ బై బాబు, గో బ్యాక్ బాబు అంటూ నినాదాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు మతిస్థిమితం లేని వ్యక్తి మాట్లాడే విధంగా మాట్లాడుతున్నారని, దీనికి లోకేష్ లాంటి పప్పు పుట్టడమే దీనికి కారణమని తెలిపారు. కుటుంబ సభ్యులు త్వరగా చంద్రబాబును మానసిక ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. రేపటి తరానికి మార్గదర్శనం చూపిస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి కర్రి సత్యం, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వరదరెడ్డి సింహాచలం నాయుడు, వైసిపి మండల అధ్యక్షుడు బూరె బాబురావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్‌తో ప్రతి ఇంటికీ తాగునీరు

ప్రజాశక్తి- దేవరాపల్లి

జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. దీని కోసం మామిడిపల్లి పంచాయతీకి రూ.95 లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.3.50 కోట్లుతో మామిడిపల్లి పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జడ్పిటిసి కర్రి సత్యం, వైస్ ఎంపీపీలు చింతలపూడి లక్ష్మీ సత్య వెంకటరమణ, ఉగ్గుల గంగాభవాని అప్పారావు, స్థానిక సర్పంచ్ కర్రి సూరినాయుడు, ఎంపిటిసి పంచాడ సింహాచలం నాయుడు, వైసిపి మండల అధ్యక్షుడు బూరె బాబురావు, ఎంపిడివో జీవీ.రమణ, తహశీల్దారు ఎం.లక్ష్మి, ఎంఈఓ సి హెచ్ రవీంద్రబాబు, ఏవో ఎల్.వై కాంతమ్మ పాల్గొన్నారు.

కొక్కిరాపల్లిలో...

యలమంచిలి రూరల్ : మండలంలోని కొక్కిరాపల్లి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు శనివారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాలు లేనివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, తహశీల్దారు రాణి అమ్మాజీ, ఎంపిపి బోద్దేపు గోవింద్, వైసిపి నాయకులు బోద్దపు యాత్రయ్య దొర పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : మహిళలు అన్ని రంగాలలోనూ ముందుండాలని, అత్యున్నత శిఖరాలకు ఎదగడానికి కృషి చేయాలని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేటి ప్రసాద్ అన్నారు. 55వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎల్వి రమణ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ప్రసాద్ ముందుగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనకాపల్లి దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాములమ్మ మాట్లాడుతూ దిశా చట్టం, దిశా యాప్ ఉపయోగించి ఏ విధంగా రక్షించుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, వార్డు మెంబర్ వేగి కృష్ణ, వైసిపి నాయకులు దాసరి అప్పారావు, వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న లే అవుట్ల పరిశీలన

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని ఆనందపురం, తిమ్మరాజుపేట, ఒంపోలు, అరబుపాలెం, మునగపాక గ్రామాల్లో జగనన్న లేఅవుట్లను అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ శనివారం సందర్శించారు. లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి ఇళ్ల నిర్మాణాల జాప్యంపై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించి త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసే దిశగా హౌసింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపిపి మళ్ల జయలక్ష్మి, ఎంపీడీవో రవికుమార్, తహశీల్దారు బాబ్జి, ఈవోపిఆర్‌డి ఈశ్వరరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : జగనన్న లే అవుట్లలో గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి కోరారు. హౌసింగ్ డే సందర్భంగా శనివారం మండలంలోని ఆనందపురం, లంకవానిపాలెం, కొరువాడ గ్రామాల్లోని జగనన్న లేఅవుట్లలో నిర్మాణాలను మండలాధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాంగ్రెగుల శశిదేవి, తహశీల్దారు రమేష్ బాబు, హౌసింగ్ ఏఈ బి.రవిబాబు, ఎన్ఆర్జీఎస్ ఏపీవో వసంత్ కుమార్, ఓపిఆర్‌డి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ :మండలంలోని జి.కొత్తపల్లి గ్రామం లో జగనన్న లే అవుట్లను మండల ప్రత్యేక అధికారి బివి మహేశ్వరరావు, హౌసింగ్ డిఈ ఏవి వీఎస్ఎన్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వీలైనంత వరకు తొందరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బివి రాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయప్రకాష్‌రావు, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కోటవురట్ల : మండలంలో పీకేపల్లిలో జగనన్న కాలనీలో లబ్ధిదారులకు కేటాయించిన నిర్మాణాలు చేపట్టక పోవడంపై శనివారం మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ ఆరా తీశారు. సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సోమశేఖర్, ఎంపీడీవో చంద్రశేఖర్, హౌసింగ్ ఇంజనీరు జగదీశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

లేఅవుట్‌ను పరిశీలిస్తున్న కోటవురట్ల ప్రత్యేకాధికారి

సారె ఊరేగిస్తున్న మహిళలు, అగ్రభాగాన గ్రామ నాయకులు

ఘనంగా గౌరమ్మ సారె ఊరేగింపు

ప్రజాశక్తి - కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రామంలో శతకం పట్టు రామ కోవెల వద్ద ఉన్న గౌరీ పార్వతి నిమజ్జన సందర్భంగా శనివారం సారె ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం నుంచి వారికి నచ్చిన స్వీట్లు తయారు చేసి మహిళలు గ్రామం చుట్టూ ఊరేగించారు. ఎడ్ల బండ్లు కూడా గ్రామం చుట్టూ తిప్పడంతో పండుగ వాతావరణం నెలకొంది. చిడతలు, భజనలు, వాయిద్యాలతో ఊరంతా మారుమోగింది. అనంతరం గౌరీ పార్వతి నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శతకం పట్టు రామ కోవెల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజ శ్రీనివాసరావు, డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, పాల సొసైటీ అధ్యక్షులు కుమార వెంకటరమణ, కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు రాజ మోదినాయుడు, పాల సొసైటీ మాజీ అధ్యక్షులు కుమార ఎర్రి నాయుడు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కశింకోట : రహదారులు, ప్రయాణికుల భద్రతపై మండలంలోని నర్సింగబిల్లి మెయిన్ రోడ్డుపై శనివారం వెలుగు ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోన అరుణ మాట్లాడుతూ అధిక వేగం ప్రమాదానికి మూలమని, నిదానంగా వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోన నాగేశ్వరరావు, హైస్కూల్ హెచ్ఎం ఎపిఎమ్ఎమ్ శ్రీనివాసరావు, కమిటీ చైర్మన్ సేనాపతి బాబూరావు, వెలుగు సిసి శ్రీను, గ్రామ సంఘం సహాయకులు జోగిరత్నం, శ్రీను పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని కొత్తూరు పంచాయతీలో రూ.50 లక్షలతో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ భీశెట్టి వరహా సత్యవతి, ఎంపిపి గొర్లి సూరిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మంత్రి గుడివాడ అమర్నాథ్ చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరడంతో రూ.35 లక్షలు మండల పరిషత్ నిధులు, రూ.15 లక్షలు పంచాయతీ నిధులతో డ్రైనేజీల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సప్పారపు లక్ష్మీ ప్రసన్న వరహాలు, వైసిపి నాయకులు భీశెట్టి జగన్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జన వల్ల రోగాలు

ప్రజాశక్తి- అనకాపల్లి : బహిరంగ మల విసర్జన వల్ల అనేక రోగాలు ప్రబలే అవకాశం ఉందని జల్ జీవన్ మిషన్ సెక్షన్ ఇంజనీర్ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని తుమ్మపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జల్ జీవన్ మిషన్, శారద వేలీ డెవలప్మెంట్ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, ఐఈసి కో-ఆర్డినేటర్ పుల్లయ్య, ఎస్‌విడిఎస్ కార్యదర్శి జోగి నాయుడు, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్ గొంతిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ఎఎంఎఎల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- అనకాపల్లి : ఏపి సహకార యూనియన్, రాజమండ్రి రామదాసు సహకార శిక్షణ సంస్థ, అనకాపల్లి సహకార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో దేశాభివృద్ధిలో సహకార సంస్థల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక ఎఎంఎఎల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కళాశాల ఎంఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థి యు.వాగ్దేవి, బిఎస్‌సి సిబిజెడ్ విద్యార్థులు పి.కోమలి, ఎ.రేష్మ కైవసం చేసుకున్నారు. వారిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గల్లా జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ మహేశ్వరరావు అభినందించారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

అనకాపల్లిలో నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-చీడికాడ:మాజీ ప్రధాని, కీర్తిశేషులు ఇందిరాగాంధీ జయంతి వేడుకలను చీడికాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తమరాన చిన్ననాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్‌రావు ఇందిరమ్మ విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మండల కొండబాబు, మండల నాయకులు పాల్గొన్నారు

చీడికాడ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని ఎంఎస్ఎల్ జోగేశ్వరి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. సర్పంచ్ గాలి సామాలమ్మ, మాజీ ఎంపిపి పోతల రమణమ్మ పాల్గొన్నారు.వివిధ పాఠశాలలకు చెందిన 50మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారని జోగేశ్వరి తెలిపారు.

కోటవురట్ల:మండల కేంద్రంలో శాఖ గ్రంథాలయంలో ఇందిరా గాంధీ జయంతోత్సవం నిర్వహించారు. ఎఎస్ఐ సూర్యనారాయణ, కానిస్టేబుల్ జగదాంబ విద్యార్థులకు దిశ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్, కేజీబీవీ బాలికలు, ఆయా పాఠశాలల సిబ్బంది, శాఖ గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు పాల్గొన్నారు.

రోలుగుంట: స్థానిక గ్రంథాలయంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అప్పారావు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి ఎస్.వరలక్ష్మి తెలిపారు. ఈ పోటీల్లో 56 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: వైయస్సార్ శాఖాగ్రంథాలయంలో ఇందిరాగాంధీ, ఝాన్సీ లక్ష్మీ భాయ్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు, ధనిశెట్టి మాధవి, జగతా శ్రీనివాసరావు, ఇసరపు తాతారావు, తోట లచ్చబాబు పాల్గొన్నారు.స్థానిక సూర్య మహల్ సెంటర్‌లో ఇందిరా గాంధీ విగ్రహానికి పిసిసి డెలిగేట్ తాళ్ళూరి విజయ్ కుమార్ పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాళ్ళ వెంకటరమణ, అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గారా అర్జున్, పావని పాల్గొన్నారు.

అనకాపల్లి: అనకాపల్లిలోని ఉత్తరాంధ్ర చర్చ వేదిక కార్యాలయంలో చర్చ వేదిక నాయకులు బుద్ద రాజేష్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు మహిళగా ప్రపంచంలోనే ఇందిరాగాంధీ పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేడ వెంకటరావు, బుద్ధ భగవాన్, పెట్ల నాగేశ్వరరావు, బుద్ధ రాధ, ద్రాక్షారపు పరదేశి నాయుడు, పిన్నింటి కనకారావు, బుద్ధ శంకర్ పాల్గొన్నారు.

పాయకరావుపేటలో నివాళి అర్పిస్తున్న నేతలు

కశింకోట : కశింకోట మెయిన్ రోడ్డులో ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తిర శ్రీధర్, బోయిన భానుమూర్తి, మలపురెడ్డి కోటేశ్వరరావు, సూరిశెట్టి ఆదిబాబు, కాళ్ళ వెంకట సత్యనారాయణ, ఊడిగల నరసింహారావు, బి.బాల మురళీ పాల్గొన్నారు. మండలంలోని తాళ్ళపాలెం శాఖా గ్రంథాలయంలోనూ ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పరవాడ : పరవాడలో ఇందిరా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఆర్.నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.

సబ్బవరం : మండలంలోని శాఖ గ్రంథాలయంలో ఇందిరాగాంధీ జయంతి చిత్ర పటానికి ఎంఈఓ ఎస్.అప్పలరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు టి.నాగమణి, ఉమాదేవి, గ్రంథాలయాధికారి రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐలు

ఘనంగా జాప్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) 30వ వార్షికోత్సవ వేడుకలను నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ ఎస్సై లు గోవిందరావు, ధనుంజయనాయుడులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై గోవిందరావు మాట్లాడుతూ, 30 సంవత్సరాల నుంచి జర్నలిస్టుల సమస్యల కోసం యూనియన్ పని చేయడం అభినందనీయమన్నారు. సమాజంలో అన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేయడంలో జర్నలిస్టులు ముఖ్యపాత్ర పోషిస్తారన్నారు. ఎస్సై ధనుంజయనాయుడు మాట్లాడుతూ, జర్నలిస్టులంతా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. జాప్ రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి వేణు మాట్లాడుతూ, యూనియన్ సభ్యులకు ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు గొర్లి రాజు, కార్యదర్శి లంక శివ, కోశాధికారి కె.తాతాజీ, ప్రెస్ క్లబ్ కోశాధికారి డి.వి.రమణ, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు వర్రే రమణ, ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షుడు ఎం.అప్పలరాజు, పులిగా మురళి, కె.జగదీష్, రామ్ కుమార్ పాల్గొన్నారు.

చెకుముకి పోటీల్లో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-మాడుగుల: జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలకు మండలంలోని మూడు పాఠశాలలకు చెందిన విద్యార్థులు అర్హత సాధించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి పోటీలు జరగగా కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కోన కావ్యశ్రీ, గజల ద్రాక్షాయని, మైచర్ల శరణ్య, మాడుగుల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన వడ్డాది రోజ్ మేరీ, గుమ్మాల లహరి, కుమ్మరి లావణ్య, మాడుగుల ఆర్పీఎం ఉన్నత పాఠశాలకు చెందిన మామిడి లిఖిత, గంజి వెంకటరత్నం, ద్వారపూడి పావని జిల్లా పోటీలకు అర్హత సాధించారు. డిసెంబర్ 11, 12 తేదీలలో జరగనున్న జిల్లా స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని జన విజ్ఞాన వేదిక సభ్యులు తెలిపారు.

ప్రతిభ చాటిన మాడుగుల విద్యార్థులు

యస్.రాయవరం:జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాల్లో వినయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మొదటి స్థానంలో నిలిచింది. ప్రతిభ చాటిన విద్యార్థులు కొలగాని వైష్ణవి (10వ తరగతి), కోన విశాల్ (9 వ తరగతి), పినపాత్రుని సాయి శ్రీ (8వ తరగతి)లను విద్యా సంస్థ కరస్పాండెంట్ వాసు, వేదిక సభ్యులు కొలగాని వరప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.

మండల స్థాయి చెకుముకి పోటీలు

గొలుగొండ: జోగంపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు 2022లో భాగంగా మండల స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో గొలుగొండ మండలంలో 9 ప్రభుత్వ పాఠశాలల నుండి సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కొత్తమల్లంపేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు అచ్యుత్, మధు, పూర్ణానంద, లాస్య ప్రియ, ఇందుశ్రీ, హర్ష సాయి చరణ్‌లు అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఎస్ ప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు లోచల రమేష్ అభినందనలు తెలిపారు.

ప్రశంసా పత్రాలతో గొలుగొండ విద్యార్థులు

బాలికను వేధించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి : ఐద్వా

ప్రజాశక్తి -నాతవరం:తాండవ హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన తాపీ మేస్త్రి పిలక రమణ పై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సంఘం(ఐద్వా) నేతలు డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు కెవి సూర్యప్రభ, మండల కార్యదర్శి బి లావణ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు విద్యార్థిని కుటుంబ సభ్యులను, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులను జరిగిన ఘటనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు కేవీ సూర్యప్రభ మాట్లాడుతూ, విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన పిలక రమణపై పోస్కో, నిర్భయ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై పాఠశాల ప్రధానోపాధ్యా యులు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా నేతలు

విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా

ప్రజాశక్తి -కోటవురట్ల:విద్యార్థుల ఆరోగ్య స్థితిని ఉపాధ్యాయులు గమనించాలని వెంకటాపురం పిహెచ్‌సి వైద్యులు సందీప్ సూచించారు. శనివారం ఆయన లింగాపురం మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శీతాకాలంలో తీసుకోవాల్సిన ఆహార నియమాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపొద్దు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో బలిఘటంలో విలేజ్ లెవెల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింక్ వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ డి.రమణ మాట్లాడుతూ, హెచ్‌ఐవి వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఐసిటిసి, ఎఆర్, ఎస్‌టి సెంటర్స్ సేవలపై తెలిపారు. ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేసుకోవాలని కోరారు.గ్రామ సెక్రటరీ బి.శ్రీను మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.

తగ్గేదేలే గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో జనసేన టీం పిడికిలి విభాగ సభ్యులు బాలేపల్లి ఏసుబాబు, ఉగ్గిన రాము నేతృత్వంలో శనివారం మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో తగ్గేదేలే గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన సైనికులు మాట్లాడుతూ, ఇకనుండి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాయకరావుపేట నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి పార్టీ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు.అనంతరం పోస్టర్లను ఆటోలకు, పలు వాహనాలకు అంటించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు కురందాసు అప్పలరాజు, గంటా నరసింగరావు, పార్టీ విశాఖపట్నం రూరల్ ప్రోగ్రాం కమిటీ మెంబర్ పిక్కి స్వామి, రమణ బాబు, రాజు, సత్య, తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న జన సైనికులు

ప్రమాణ స్వీకారం చేస్తున్న అధికారులు

'పంచాయతీరాజ్ మినిస్టీరియల్' కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కోటవురట్ల: పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా వి.చంద్రశేఖర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డి.సీతారామరాజు తెలిపారు. ఎన్నికల పరిస్థితులకు బి హెచ్ వి.రమణబాబు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో కోటవురట్ల, మాకవరపాలెం, రోలుగుంట మండలాలకు సంబంధించి కార్యవర్గం అధ్యక్షునిగా కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా పి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షునిగా టిఎస్‌వి నాగేశ్వరరావు, కోశాధికారిగా జ్యోతి, కౌన్సిల్ సభ్యులుగా చిరంజీవి, రామకృష్ణ, ఎన్నికైనట్లుగా తెలిపారు.

ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని ఎల్లవరం గ్రామం లో ఆక్రమణలు తొలగించాలని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు ఆధ్వర్యంలో మండలం కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, మండల యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపిటిసి వలగల పెద్ద దేముడు, గ్రామ పార్టీ అధ్యక్షులు చీపురుపల్లి అప్పారావు, గ్రామ వార్డ్ మెంబర్లు, మండల వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న వైసిపి నాయకులు

24 నుంచి శ్రీ కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : బురుజుపేటలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాసోత్సవాలను ఈ నెల 24 నుంచి డిసెంబర్ 23 వరకు నెలరోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఇఒ కె.శిరీష, ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొల్లి సింహాచలం తెలిపారు. శనివారం దేవస్థానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటి గురువారం పూజలు ఈ నెల 24న జరుగుతాయ, ఉదయం 10 గంటలా 15 నిమిషాలకు సంకల్ప కార్యక్రమాలతో అవి ప్రారంభమవుతాయని అన్నారు. వివిధ సేవలకు అయ్యే రుసుముల వివరాలను వెల్లడించారు. అమ్మవారిని ఉచితంతో పాటు రూ.500, రూ.200, రూ.100 టికెట్లు కొనుగోలు చేసి దర్శించుకోవచ్చని, అందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని అన్నారు. గురువారాల్లో ఉచిత బస్సు సౌకర్యం ఉందన్నారు. సమావేశంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి శాంతి వ్యవహారం పట్ల ఆగ్రహం వెలిబుచ్చారు. ఉత్సవాల నిర్వహణ కోసం జాయింట్ కలెక్టర్‌ను కలిసిన సందర్భంలో పాలకవర్గానికి చెప్పలేదని, అలాగే ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ముద్రించే ముందు కమిటీతో సంప్రదించలేదని ఆగ్రహించారు. మీడియా సమావేశంలోనే ఇది జరగడం విశేషం.

అవని ఆర్గానిక్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. శనివారం సాయంత్రం ఎమ్‌విపి.కాలనీ రైతు బజార్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన అవని ఆర్గానిక్ స్టోర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.

అమల్లోకి రెప్కో 540 పథకం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రెప్కో బ్యాంక్ కొత్త నిర్ణీత కాల డిపాజిట్లను ప్రారంభించిందని, తమ బ్యాంక్ 54వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా డిపాజిట్ పథకం రెప్కో 540 శనివారం నుంచి అమల్లోకి వస్తుందని అసిస్టెంట్ జనరల్ మేనేజర్ దీపక్ మిశ్రా తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇతర వివరాలకు తమ బ్రాంచి ఆఫీసులోనూ, 0891-2559258, 9490798586 నెంబర్లలోనూ సంప్రదించాలని కోరారు.

'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం చిత్రం ద్వారా అడవుల్లో నివసించే గిరిజన ప్రజలు సరైన వసతులు లేక పడుతున్న ఇబ్బందులను కళ్ళకు కట్టినట్లు చూపామని చిత్ర హీరో అల్లరి నరేష్ చెప్పారు. ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం చిత్ర యూనిట్ ప్రమోషన్‌లో భాగంగా నగరంలోని గ్రీన్ పార్క్ హోటల్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాంది చిత్రం తర్వాత అంతటి గొప్ప క్యారెక్టర్ ఈ సినిమాలో చేశామన్నారు. ఈ చిత్రానికి ఎఆర్.మోహన్ దర్శకునిగా, రాజేంద్ర దొండ నిర్మాతగా వ్యవహరించారన్నారు. ఈ నెల 25న చిత్రం విడుదలవుతుందని, తప్పనిసరిగా విజయవంతం చేయాలని కోరారు. హాస్యనటుడు ప్రవీణ్, శ్రీతేజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: 2022 యూత్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరిగిన పోటీలలో అల్లూరి సీతారామరాజు డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయం సాధించడంతో ప్రిన్సిపల్ ఎస్.రాజు అభినందనలు తెలిపారు. డ్రాయింగ్, గ్రూప్ డిస్కషన్ తదితర విభాగాల్లో తమ విద్యార్థులు విజయం సాధించారని, ఇందుకు కృషి చేసిన ఎన్ఎస్ఎస్ పీఓలు సుభాషిని, కొండలరావు, సురేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రహదారి భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి -నక్కపల్లి : జాతీయ రహదారిపై ప్రయాణం సాగించేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని ఎంఈఓ డివిడి ప్రసాద్ సూచించారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. రహదారి భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణం సాగించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ రూల్స్‌ను విద్యార్థులకు వివరించారు. పాఠశాలల్లో చదువుతున్న 8,9,10 తరగతి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్ క్రాంతి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కె.ఉషాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం ఎన్.అప్పారావు, పీడీ కుందూరు రాజు, సచివాలయం సిబ్బంది శ్రీనివాస్, మహిళా పోలీసులు పద్మ, సునీత, వైఎస్ఆర్ క్రాంతి సిబ్బంది, ఉపాధ్యాయులు, అప్పారావు, కుందూరు రాజు, సుందరరావు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

ఎస్.రాయవరం: వై.ఎస్.ఆర్ క్రాంతి పథం డిఆర్.డి.ఎ. ఆధ్వర్యంలో స్థానిక గురజాడ శిలపాలకం సమీపాన నాలుగు రోడ్ల కూడలిలో రహదారి భద్రతపై అవగహన ర్యాలీ నిర్వహించారు. గురజాడ విగ్రహం నుండి రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపతి అప్పారావు, వెలుగు ఏపీఎం రమణ బాబు, వైయస్సార్ సిపి జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు, మాజీ ఎంపీపీ శారదా కుమారి పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశంలో.. అధికారులను నిలదీసిన సభ్యులు

ప్రశ్నిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి-పాయకరావుపేట: గత సర్వసభ్య సమావేశంలో సమస్యలు పరిష్కరించలేని సమావేశం ఎందుకని సర్పంచులు అధికారులను నిలదీసారు. పాయకరావుపేట మండల కాంప్లెక్స్ ఆవరణలో శ్రీ శక్తి భవనంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఇసరపు పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు శ్రీరాంపురం సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, గత సమావేశంలో ఆమోదించినవి ఇప్పటికీ పరిష్కారం కాలేదని, నాడు నేడు పనుల్లో భాగంగా ఉపాధ్యాయులు కనీసం ప్రోటోకాల్ కూడా పాటించ లేదన్నారు. నిధులపై ఉపాధ్యాయులు చెప్పడ లేదని మండల విద్యాశాఖ అధికారినీ కే.గాంధీని నిలదీసారు. పాల్మాన్‌పేట సర్పంచ్ కోడా కోటేశ్వరరావు, ఈదటం ఎంపిటిసి పంచాయతీ కార్యదర్శి సమీరాపై సర్వసభ్య సమావేశంలో ఫిర్యాదు చేశారు. కార్యదర్శి ఎప్పుడు గ్రామానికి రాలేదని, పంచాయతీ సమావేశాలు పెట్ట లేదని గతంలో ఫిర్యాదు చేశామని, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంక సూరిబాబు, ఎంపీపీ పార్వతి తాతారావు, వైస్ ఎంపీపీ దనిశెట్టి మాధవి, ఎంపీడీవో ఏ.సాంబశివరావు, ఈవోపీఆర్డీ చంద్రశేఖర రావు, సర్పంచులు రారా కృష్ణ ప్రసాద్, వంక రమణ, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో విభాగాల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఉక్కునగరం : డబ్ల్యుఎండి విభాగం 11వ మహాసభ ఎస్.నూకరాజు అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శకులుగా కె.నాగేశ్వరరావు, దాసరి శివ ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్.నాగార్జునరావు, వై.తాతారావు, పికె.దాసు, సిహెచ్.దాసు, మొత్తం 26మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో యూనియన్ జనరల్ సెక్రటరీ వైటి.దాసు, యు.రామస్వామి, నీలకంఠం ప్రసంగించారు. గత కార్యక్రమాల సమీక్షతో పాటు భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించారు. ప్లాంటును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, రా మెటీరియల్ కొరత లేకుండా చేసి పూర్తి ఉత్పత్తి చేయాలని, నూతన వేతనాలు వెంటనే అమలు పరచాలని, నియామకాలు చేపట్టాలని తీర్మానాలు చేశారు.

ఇఇఇ, సిఎంఇ, టెలికాం, ఇటిఎల్, ఎసిఎస్ విభాగాల 10వ మహాసభ రవిచంద్ర గంగాధర్ ఆధ్వర్యాన నిర్వహించారు. సిఎంఎస్ కేథరిన్ పాయింట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులుగా శ్రీనివాసరాజు, యు రామస్వామి, కెఎస్ఎన్ రావు పాల్గొన్నారు. ఇఇఇ విభాగ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రవిచంద్ర, దుర్గాప్రసాద్‌ను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరి కొందరితో కార్యవర్గం ఏర్పాటైంది.

మహాసభలో మాట్లాడుతున్న రామస్వామి

దేహదానం గొప్పది

ప్రజాశక్తి-ఉక్కునగరం : అన్ని దానాల కంటే దేహదానం ఎంతో గొప్పదని ప్రముఖ గైనకాలజీ చీఫ్ స్పెషలిస్ట్ జి.సుజాత అన్నారు. ఉక్కునగరంలోని అంబేద్కర్ కళాక్షేత్రంలో జ్యోతిబస్సు దేహదాన ప్రోత్సాహక సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మనిషి మరణానంతరం ఎంతోమందికి ఉపయోగపడే అవయవాలను కాల్చి బూడిద, ఖననం చేయడం సరికాదన్నారు. మరణానంతరం మనిషి బ్రతికే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమం నిర్వాహకులు డిసిహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సుమారు 45 మంది ఉక్కు కార్మిక కుటుంబాలు దేహదానానికి (అవయవదానం) ముందుకు వచ్చాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలపై సమాజంలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య విద్యార్థుల రీసెర్చ్ కోసం, మరి కొంతమంది ప్రాణాలు కాపాడే ఇలాంటి మహత్తర కార్యక్రమాలను విరివిగా చేపట్టాలని కోరారు. వచ్చిన అప్లికేషన్లను జ్యోతిబసు దేహదాన ప్రోత్సాహక సంస్థ ద్వారా ఆంధ్ర మెడికల్ కళాశాలకు అందజేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జ్యోతిబసు దేహదాన ప్రోత్సాహక సంస్థ అధ్యక్షులు ఎం.అన్నపూర్ణ, సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రామారావు, 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, ఉక్కునగరం సిఐ శ్రీనివాసరావు, ఉక్కు ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఉక్కు కార్మిక కుటుంబాలు

'బయోమెట్రిక్' మినహాయింపునకు వినతి

ప్రజాశక్తి -నక్కపల్లి : బయోమెట్రిక్ విధానములో హాజరు నమోదు కు తమకు మినహాయింపు నివ్వాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్డీ వెంకట నారాయణ కు వినతి పత్రం అందజేశారు. పంచాయితీ కార్యదర్శులు బయోమెట్రిక్ హాజరు నమోదు ప్రతిరోజు ఉదయం 7.30 నుండి 8 గంటలలోపు సచివాలయంలో వేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారని, దీని నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు పంచాయితీల్లో ప్రజలకు అందుబాటులో ఉండి అనేకమైన విధులు నిర్వహిస్తున్నామని, బయోమెట్రిక్ నమోదులో వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, ఎం.శ్రీను, వి.నరసింహరావు, జి.నాగరాజు, ఎం లోవరాజు, సిహెచ్ జయప్రకాశ్ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

'చాగంటి'కి పురస్కారం తగదు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: గురజాడ భావాలకు, ప్రబోధాలకు పూర్తి విరుద్ధంగా ప్రవచనాలను చెప్పే చాగంటి కోటేశ్వరరావుకి గురజాడ పేరిట పురస్కారం ఇవ్వడం ఎంత మాత్రం సమంజసం కాదని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ అభిప్రాయ పడిందని ఆ వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.రాజశేఖర్ రాహుల్, జి.మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురజాడను స్ఫూర్తిగా తీసుకొని జనవిజ్ఞాన వేదిక గత మూడున్నర దశాబ్దాలుగా రాష్ట్రంలో ఆవిళలంగా కృషి చేస్తుందన్నారు. దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుష లోయ్ అన్న గురజాడ గేయానికి వందేళ్ళ పైబడినా ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచిందన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న మూఢనమ్మకాలను తూర్పారబట్టిన గొప్ప దార్శనికుడు గురజాడ అని కొనియాడారు. సమాఖ్య పెద్దలు గురజాడ పేరిట చాగంటికి పురస్కారం ఇవ్వాలన్న నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని రాజశేఖర్ రాహుల్, మురళీధర్ కోరారు.

చేపడుతున్న పనులు

నీలిగుంటలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -కోటవురట్ల: నీలిగుంట గ్రామంలో గడిచిన రెండు రోజులుగా విస్తారంగా పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు స్థానిక సర్పంచి వరహాలబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశుధ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు.

వైఎస్ఆర్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని సిహెచ్ నాగా పురం అంగన్వాడి సెంటర్‌లో గర్భిణీలకు, బాలింతలకు శనివారం గ్రామ సర్పంచ్ యలమంచిలి రఘురామ్ చేతుల మీదుగా వైయస్సార్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గర్భిణీల, బాలింతల ఆరోగ్యం, పుట్టబోయే పిల్లల ఆరోగ్యం కోసం వైయస్సార్ కిట్ల ద్వారా గోధుమపిండి, రాగి పిండి, ఎండు ఖర్జురం, శెనగచ్చులను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. వీటిని తీసుకోవడంతో తల్లీబిడ్డలు ఆరోగ్యగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

కిట్లు ఇస్తున్న సర్పంచ్

వలలో చిక్కిన కొండ చిలువ

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలో ఉద్దండపురం గ్రామంలో ఒక రైతు పొలంలో పందుల కోసం అమర్చిన వలలో పెద్ద కొండ చిలువ చిక్కింది. రాత్రి వేళల్లో పంట పొలాలను పందులు నాశనం చేసేస్తుండటంతో ఈ మేరకు రైతులు పందులు తమ పంటలను నాశనం చేయకుండా వుండేందుకు రక్షణగా వలలు అమర్చుకున్నారు. పి.రాంబాబు అనే రైతు పొలంలో శుక్రవారం రాత్రి పందుల కోసం వల అమర్చాడు. శనివారం ఉదయం పొలంలోకి వెళ్లి చూసేసరికి భారీ కొండ చిలువ వలకు చిక్కుకుని కదల్లేని పరిస్థితిలో కనిపించింది. స్థానికుల సహాయంతో కొండచిలువను హతమార్చారు.